క్లుప్తంగా

సాంకేతిక సాగుతో అధిక దిగుబడులు

ఏర్పేడు: ఆధునిక సాంకేతిక పద్ధతులతో పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు పొందవచ్చని రాస్ కృషి విజ్ఞాన్ కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండలంలోని పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో రైతు రుణ మేళా జరిగింది. ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచవచ్చని తెలిపారు. డ్రమ్ సీడర్ విధానంతో కూలీల ఖర్చు తగ్గుతుందని వివరించారు. రాస్ ద్వారా 123 మంది రైతులకు 68.4 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రాస్ మహిళా భారతి ప్రాజెక్ట్ అధికారి బాలాజీరెడ్డి, ఫీల్డ్ అధికారి వెంకట్ కుమార్, ఎంఎఎస్ మునిపార్థసారథి, మునీంద్ర, తిరుపాల్ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ..



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓలు

బుచ్చినాయుడుకండ్రిగ: విద్యా హక్కు చట్ట ప్రకారం బడిఈడు పిల్లలు తప్పనిసరిగా బడిలోనే ఉండాలని మండల విద్యాశాఖాధికారులు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం తెలిపారు. గురువారం మండలంలోని పల్లమాల పంచాయతీ పరిధిలోని సుద్దమిట్ట, పాటిమిట్ట గిరిజన కాలనీల్లో వారు పర్యటించారు. బడికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలకు పంపేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతోపాటుగా ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, బెల్ట్, నోట్‌బుక్స్, డిక్షనరీ, బూట్లు, సాక్సులు, అందించడంతో పాటు రుచికరమైన పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను బడికి పంపితే అమ్మ ఒడి పథకం కింద ఏటా తల్లికి రూ.14 వేలు ప్రభుత్వం అందిస్తుందని ఇస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం



చెంగయ్య



చిన్నయ్య

వరదయ్యపాళెం: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. మండల అధ్యక్షుడిగా పిట్టి చెంగయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంపల్ల చిన్న య్య, ఆర్థిక కార్యదర్శిగా మోహన రావు, గౌరవాధ్యక్షుడిగా పరందామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రంగనాథ్, రవిబాబు, శివకుమార్, మీరయ్య, కార్యదర్శులుగా సూరిబాబు, స్వామిదాసు, సురేఖ, వెంకటేశ్వర్లు, సుబ్బరామయ్య, వసంత, ఆర్థిక కమిటీ సభ్యులుగా సంతోష్, చిన్న గురవయ్య, మోహన్‌బాబు, గోకులకృష్ణ, మహిళా కన్వీనర్‌గా కె. సుగుణ, సీపీఎస్ కన్వీనర్‌గా పి.హరిబాబు, జిల్లా కౌన్సిలర్లుగా శ్యా మ సుందర్, ఆదిశేషయ్య, ముజీబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు తొట్టంబేడులో జగనన్నకు చెబుదాం

శ్రీకాళహస్తి : జగనన్నకు చెబుదాం మండల స్థాయి కార్యక్రమాన్ని శుక్రవారం తొట్టంబేడులో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో తరుణాక్షరెడ్డి తెలిపారు. బసవయ్యపాళెం రోడ్డులోని ఎస్ఎస్ కల్యాణ మండపంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రజలు సమస్యలను వినతులు రూపంలో అందజేయవచ్చని తెలిపారు.

కండలేరులో 11.452 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.452 టీఎంసీల నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 260 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, హైలెవల్ కాలువకు 120, లోలెవల్ కాలువకు 360 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నాడు-నేడు స్టోర్ రూమ్‌లో అగ్ని ప్రమాదం

కలువాయి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని నాడు - నేడు స్టోర్ రూమ్‌లో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షల విలువైన ఎలక్ట్రికల్ సామగ్రి దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. నాడు-నేడు పనులకు సంబంధించిన సామగ్రిని పాఠశాలలోని గదిలో భద్రపరిచారు. ఈ క్రమంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఎలక్ట్రికల్ సామగ్రి కాలిపోయాయి. సరైన సమయంలో మంటలను అదుపు చేయడంతో రూ.10 పది లక్షలు విలువైన తలుపులు, ఇతర వస్తువులను కాపాడగలిగారు. హెచ్ఎం అబ్బాస్ అలీ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అయ్యప్ప సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కరపత్రాలు అందజేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



పరశురామేశ్వరస్వామి ఆలయంలో పవిత్రారెడ్డి, నాయకులు



జగనన్న పాలన సువర్ణాధ్యాయం

- దేశానికే ఆదర్శంగా సీఎం జగనన్న పథకాలు
- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించండి
- సిద్ధం కార్యక్రమంలో బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పాలన అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణాధ్యాన్ని లిఖించారని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. గురువారం సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడిమల్లంలో ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా గ్రామంలోని శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలతో అందిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే ఇంటి స్థలాలు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టారన్నారు. జగనన్న కాలనీలతో కొత్త గ్రామాలు, పట్టణాలు ఏర్పడినట్లు వివరించారు. రెండేళ్ల కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలు కొనసాగడంతో పాటు అభివృద్ధి పనులు పరుగులు తీశాయన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని తెలిపారు.ఇలాంటి పాలన కోసం, మరింత అభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పరశురామేశ్వరస్వామి ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, సర్పంచ్‌లు సుబ్రమణ్యం, మోహన ప్రియ, ఎంపీటీసీ సభ్యురాలు సావిత్రమ్మ, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, నాయకులు సాయి, దినేష్ యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, సంతోష్, రామ్మూర్తి, లోకేష్, హరీష్, రామాచారి, గురుదేవ్, ప్రశాంత్, గురుదేవ్, బాలాజీ, రుద్రయ్య, గుణశేఖర్ నాయుడు, రామాచారి, గురునాథం, దాము, సయ్యద్ కరీముల్లా, రవి, సురేఖ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత





నారాయణవనం: పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, బుచ్చినాయుడుకండ్రిగ: మాట్లాడుతున్న సీడీపీఓ

నారాయణవనం: బాల్యంలోనే వివాహాలు చేసి మొగ్గలోనే బాలికల జీవితాలు నలిగిపోకుండా రక్షించుకోవడం అందరి బాధ్యతని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐసీడీఎస్, ఆరోగ్య శాఖ అధికారులు బాల్య వివాహాలను నిరోదిద్దాం పోస్టర్లను విడుదల చేశారు. సీహెచ్‌వో శ్రీనివాసులు మాట్లాడుతూ కిషోర దశలో బాలికలు మానసికంగా, శారీరకంగా బలహీనంగా ఉంటారని అన్నారు. ఆ సమయంలో వివాహాలు చేస్తే అనారోగ్యానికి గురవుతారని, రక్తహీనత, లోపాలతో పిల్లలకు జన్మను ఇస్తారని తెలిపారు. సూపర్‌వైజర్ బేబీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులతో సమావేశాలు నిర్వహించి, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని అన్నారు. ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

బుచ్చినాయుడుకండ్రిగ : బాల్య వివాహాలు నేరమని ఐసీడీఎస్ సీడీపీఓ దేవకుమారి తెలిపారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ సమష్టి బాధ్యతని తెలిపారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం జరిపించాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, చేసినా నేరమని తెలిపారు. జైలు ఏఓ త్రివిక్రమ్‌రావు, ఎంఈఓ మునిసుబ్రమణ్యం, సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం ఇందిరమ్మ పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం: పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను వివరించారు. ఎస్ఐ ఓబయ్య మాట్లాడుతూ ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వైద్యాధికారి అరుణ్ కిషోర్, ఎస్ఐ రవి, హెచ్ఎం కస్తూరయ్య, ఏఎన్ఎం భార్గవి పాల్గొన్నారు.

నులి పురుగులను నులిమేద్దాం



బీఎన్‌కండ్రిగ : మాత్ర మింగిస్తున్న వైద్యాధికారి

బుచ్చినాయుడుకండ్రిగ: నులిపురుగులను ఆదిలోనే నివారించాలని వైద్యాధికారి దివాకర్‌బాబు అన్నారు. మండలంలో బుధవారం 86 శాతం మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ చేసినట్లు వైద్యాధికారి దివాకర్‌బాబు తెలిపారు. ఆయన స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 6,695 మంది పిల్లలుండగా, 4,872 మంది మాత్రలను మింగారని పేర్కొన్నారు. మిలిగిన వారికి శుక్రవారం వేస్తా మని తెలిపారు.



సత్యవేడు: పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరణ

సత్యవేడు: మండలంలో డీవార్మింగ్ డే సందర్భంగా నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీపై గురువారం ఆరోగ్య సిబ్బందికి మండల వైద్యాధికారి గుణశేఖర్ అవగాహన కల్పించారు. 55 అంగన్‌వాడీ, 72 ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల్లో 9,130 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంపీహెచ్‌ఈఓ సుబ్రమణ్యం, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రేణిగుంట తహసీల్దార్‌గా నాగేశ్వరరావు



నాగేశ్వరరావు

రేణిగుంట: తహసీల్దార్‌గా నాగేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల నుంచి ఆయన ఎన్నికల విధుల్లో భాగంగా ఇక్కడకి బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది, మండల ప్రముఖులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. పలువురు ప్రజాప్రతినిధులు సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

నాగలాపురం తహశీల్దార్‌గా నరసింహులు

నాగలాపురం: తహసీల్దార్‌గా నరసింహులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వైఎస్సార్ కడప జిల్లా కేవీపల్లె నుంచి ఆయన ఇక్కడికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు, ప్రజల సమస్యలను కార్యాలయ సిబ్బంది సహకారంతో వేగవంతంగా పరిష్కరిస్తానని తెలిపారు.

గ్రామాల్లో కళాజాత

ఏర్పేడు: మండలంలోని చిందేపల్లె, కొత్తవీరాపురం, బండారుపల్లెలో గురువారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాగేశ్వరరావు కళాబృందం పాటలు, నాటికల రూపంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు.సంస్థ మండల కన్వీనర్ శిరీష, ప్రతినిధులు వెంకటేష్, సురేష్ పాల్గొన్నారు.

10న వాలీబాల్ పోటీలు

బైరెడ్డిపల్లె: బాట గంగమ్మ జాతర సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈనెల 10న బైరెడ్డిపల్లెలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. విన్నర్స్‌కు రూ.50వేలు, రన్నర్స్‌కు రూ.30వేలు, మూడవ బహుమతి రూ. 20వేలు, 4వ బహుమతి రూ.10వేలు ఇవ్వనున్నట్టు చెప్పారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తామన్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారులైన శేఖర్‌గౌడు, లియాఖత్ ఆలీ, విద్యాసాగర్, ప్రవీణ్‌కుమార్, హనుమంతురెడ్డి స్మారకార్థం నిర్వహించనున్న ఈ పోటీలలో ఉమ్మడి జిల్లాల వారే కాకుండా ఏ ప్రాంతం వారైనా పాల్గొనవచ్చన్నారు. ఆసక్తిగల వారు 97032 26723, 9908585899, 9652929909 నంబర్లకు సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

సుబ్రమణ్యస్వామి సేవలో..

చిట్టమూరు(చిల్లకూరు) : మండలంలోని మల్లాంలో వెలసిన వల్లీదేవ సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాన్ని గురువారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు సందర్శించారు. వారికి అర్చకులు భానుప్రకాష్‌శర్మ ఆలయ విశిష్టతను వివరించారు. అనంతరం వారు ఆలయంలోని అన్న ప్రసాద వితరణ భవనాన్ని పరిశీలించారు. అక్కడి వసతులను చూసి సంతోషం వ్యక్తం చేశారు. వారికి ఆలయ చైర్మన్ చిల్లకూరు సాయిరెడ్డి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసి సత్కరించారు. పార్థసారథిరెడ్డి, బెంగళూరు శర్మ, భాస్కరరెడ్డి, నారాయణరెడ్డి, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం



బహుమతులు అందుకున్న విద్యార్థులు

శ్రీకాళహస్తి: రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవని శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ది స్కూల్‌లో గురువారం రోడ్డు భద్ర త మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే స మయంలో నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థులు రోడ్డు పక్కన నడిచే సమయంలో జా గ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎడమవైపే నడవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఆర్టీసీ డీపో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వైడీ కుమార్, హెచ్ఎం విశాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవం.. వీరరాఘవస్వామి కల్యాణం



వీరరాఘవస్వామి కల్యాణం నిర్వహిస్తున్న రిత్వికులు

నారాయణవనం: స్థానిక కనకవల్లీ, వేదవల్లీ సమేత వీరరాఘవస్వామి కల్యాణం గురువారం రాత్రి కనుల పండువగా జరిగింది. వీరరాఘవ్వ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో కనకవల్లీ, వేదవల్లీ సమేత వీరరాఘవ స్వామికి శాస్త్రోక్తంగా రిత్వికులు కల్యాణాన్ని జరిపించారు. అధిక సంఖ్యలో పట్టుశాలి కులస్తులు, మహిళలు కల్యాణాన్ని వీక్షించారు. శుక్రవారం రాత్రి గరుడ వాహనంపై వీరరాఘవ స్వామి ఊరేగింపు ఉంటుందని ఆలయ ఉత్సవ కమిటీ తెలిపింది.

నేడు ఆలయంలో తై అమావాస్య పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం తై అమావాస్యను పూజలను వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆలయం నుంచి శ్రీస్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి భరద్వాజ తీర్థంలోని శివాలయానికి తీసుకెళ్లి విశేష పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నైవేద్యం, మంత్రపుష్పం, హారతుల అనంతరం స్వామి,అమ్మవార్లను బ్రహ్మ గుడి, నాలుగు మాడవీధుల గుండా ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వాస్తవాలకు యధార్థ రూపం యాత్ర-2



చిత్రాన్ని చూసేందుకు పార్టీ శ్రేణులతో విచ్చేసిన బియ్యపు శ్రీవాణిరెడ్డి



థియేటర్ వద్ద కోలాహలం

శ్రీకాళహస్తి: వాస్తవాలకు యధార్థరూపం కల్పించిన యాత్ర-2 చిత్రాన్ని ప్రతి ఒక్కరూ చూడాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్ ఆర్ థియేటర్‌లో యాత్ర-2 చిత్రాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణుల కోసం గురువారం ప్రదర్శించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆమె చిత్రాన్ని చూశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యాత్ర-2 సినిమా చాలా అద్భుతంగా తీశారని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్ని ఒడిదొడుకులు ఎదుర్కొన్నారో కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. పాదయాత్రలో ప్రజలతో మమేమకమవుతూ వారి కష్టాలను తెలుసుకుని ముఖ్యమంత్రి అయిన తరువాత సుపరిపాలన అందించి ఎలా జననేతగా నిలిచారో అద్భుతంగా రూపొందించారని, ఇలాంటి మంచి చిత్రాన్ని ప్రతి ఒక్కరూ చూడాలని ఆమె కోరారు.

జగనన్నతోనే పేద వర్గాల అభ్యున్నతి



పథకాలను వివరిస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: రాష్ట్రంలో పేదల భవిష్యత్తును మార్చేది జగనన్న నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. సిద్ధం కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు మండలం పిల్లమేడు పంచాయతీలోని దయనేడు, దళితవాడ, మామిడిగుంట, పిల్లమేడు, దళితవాడ, ఎస్టీకాలనీ గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. వివిధ పథకాలతో పొందిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను అందించారు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పాలన ఇలాగే కొనసాగాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 30 ఏళ్లపాటు శ్రీకాళహస్తికి ప్రాతినిధ్యం వహించిన బొజ్జల కుటుంబం అభివృద్ధి చేసిందేమీ లేదని ఆరోపించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ, నాయకులు సుబ్బమ్మ, మణి, గురుమూర్తి, భాస్కర్, మురళి, శివానందం, యుగంధర్‌రెడ్డి, శంకరయ్య, గురవయ్య, రవి, మునిరత్నం, గెరటారెడ్డి, రవీందర్‌రెడ్డి, భక్తవత్సలం, మణినాయుడు, రమణయ్య, ఢిల్లీబాబు, గంగాధరం, కోవి చంద్రయ్యనాయుడు, రమేష్, సుబ్రమణ్యంరెడ్డి, గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో బీఎల్ఓదే కీలకపాత్ర



సత్యవేడు: మాట్లాడుతున్న తహసీల్దార్ రామాంజనేయులు

సత్యవేడు : ఓటరు జాబితాలో ఓటరు పేరు, ఫొటో గుర్తింపు ఉండే విధంగా బీఎల్‌వోలు పరిశీలన చేసి నిర్ధారించాలని, పక్కా ఓటరు జాబితా తయారీ బీఎల్‌ఓలదేనని తహసీర్దార్ కె.రామాంజనేయులు అన్నారు. గురువారం సాయంత్రం బీఎల్‌ఓలు, ఎంపీడీఓ, ఎన్నికల డీటీ, ఇతర అధికారులతో ఓటరు జాబితా, అనుబంధ అంశాలపై తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ బీఎల్‌వోలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉండే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు. ఎటు వంటి తప్పిదాలకు, అలసత్వానికి తావు ఇవ్వకూడదన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందు వచ్చే దివ్యాంగులకు ర్యాంప్‌లు సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రానికి కావాల్సిన ఫర్నీచర్, లైటింగ్, తాగునీరు వంటి వసతులు సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎన్నికల డీటీ రవిచంద్ర, సచివాలయ సిబ్బంది, బీఎల్‌వోలు, ఆర్ఐ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో మామిడిలో మంచి దిగుబడులు

నారాయణవనం: మామిడి తోటల్లో పూత దశలో సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని ఉద్యావన శాఖ అధికారి వెంకట సౌజన్య సూచించారు. గురువారం మండలంలో నైనారుకండ్రిగ, అరణ్యకండ్రిగ పంచాయతీల్లో సుమారు 30 ఎకరాల్లో ఉన్న మామిడి తోటలను వ్యవసాయ సహాయకులు, రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. ఆశించిన స్థాయిలో మామిడి పూత లేకపోవడం, రాలడం, తేనె మంచు పురుగు ఆశించడాన్ని గుర్తించారు. డిసెంబర్‌లో అధిక వర్షం కురవడంతో పూత ఆలస్యంగా రావడం, యాజమాన్య పద్ధతులను పాటించకపోవడంతో పూత రాలిపోతోందని రైతులకు ఆమె వివరించారు. పూత దశలో చెట్లకు కావల్సిన బెట్ట పరిస్థితి లేక పోవడంతో ఈ ఏడాది ఆలస్యంగా వస్తున్నట్లు తెలిపారు. పూత మొగ్గ రాలకుండా లీటరు నీటిలో 13-0-45 మందు 5 గ్రాములు, ఫార్ములా-4ను 5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలని సూచించారు. తేనె మంచు పురుగుతో పిందెలు రాలకుండా ఉండేందుకు లీటరు నీటిలో 1.6 గ్రాముల మోనో క్రోటోపాస్‌ను కలిపి పిచికారీ చేయాలన్నారు. పచ్చ పూత దశలో 25 శాతం బుప్రోఫెజిల్ 1.5 మిల్లీ, హెక్సాకోనోజోల్ 2 మిల్లీలీటర్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. నల్ల పూత దశలో 20 శాతం బుప్రోఫెజిల్, ఎసిఫేట్‌ను గ్రాము చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మంచి దిగుబడిని సాధించవచ్చునని తెలిపారు. చెట్ల మొదళ్లకు క్రమం తప్పకుండా తడులు ఇస్తూ, వ్యవసాయ సహాయకుల సూచనలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని వివరించారు. అరణ్యంకండ్రిగ సచివాలయ వ్యవసాయ సహాయకుడు మోహన్‌రాజు పాల్గొన్నారు.



నారాయణవనం: మామిడి రైతులకు సూచనలు ఇస్తున్న ఉద్యానశాఖాధికారి సౌజన్య

మామిడిలో తెగులు.. నివారణకు చర్యలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని గాజులపెళ్లూరు, కుక్కంబాకం గ్రామాల్లోని మామిడి, మిరప పంటలను గురువారం మండల ఉద్యాన శాఖాధికారి యామిని పరిశీలించారు. రైతులకు పలు సలహాలు ఇచ్చారు. కొద్ది రోజులుగా కురుస్తున్న మంచుతో తేనె పురుగు ఆశించడంతో మామిడి చెట్లలో పూత రావడం లేదన్నారు. నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు, లేదా మంకోజెబ్ 2 గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. తామర పురుగు నివారణకు ఫ్రూట్ కవర్స్‌ను వినియోగించాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నా 79950 86941 నంబర్‌కు ఫోన్ చేస్తే సలహాలు ఇస్తామని తెలిపారు.

తేనే మంచుపురుగుతో జాగ్రత్త

సత్యవేడు: వేడి వాతావరణ పరిస్థితులు వల్ల మామిడి తోటలను తేనెమంచు పురుగులు ఆశించి పంటకు నష్టం కలిగిస్తాయని ఉద్యానశాఖ అధికారి రాధరాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ తేనె మంచు పురుగులు తల్లి,పిల్ల పురుగులు గుంపులుగా చేరి లేత ఆకులు, పూత కాండలు, పిందెల రసం పీల్చేస్తాయని పేర్కొన్నారు. నివారణ చర్యలను వివరించారు.